# గాయత్రీ మంజరి

గాయత్రీ మంజరి యొక్క వ్యాఖ్యా స్వరూపమే ఈపుస్తకము. ఆగాయత్రీ మంజరి టీకతో సహా ఇవ్వబడినది.

1) ఏకదాతు మహాదేవం కైలాసగిరి సంస్థితం
పప్రచ్ఛ పార్వతి వంద్యా వందితా బుధ మండలై: ।

ఒకప్పుడు కైలాస పర్వతము మీద కూర్చొనియున్న, దేవతలచే పూజింపబడు మహాదేవుని, వందనీయ యైన పార్వతి ఇట్లడగెను.

2) కతమం యోగమాసీనో యోగీశత్వ ముపాససే
యేనహి పరమాం సిద్ధిం ప్రాప్తవాన్ జగదీశ్వర ।

హే విశ్వనాథ ! స్వామి ! యోగీశ్వర ? మహాదేవ ! తాము ఏ యోగమునుపాసించుచున్నారు ? దేనివలన మీకుపరమసిద్ధి ప్రాప్తించినది?

3) శృత్వాతు పార్వతీవాచం మధుసిక్తం శ్రుతిప్రియం
సమువాచ మహాదేవో విశ్వకళ్యాణ కారక: ।

కర్ణపేయమైన, మధురమైన పార్వతీదేవి యొక్క వాక్కులను వినిన విశ్వకళ్యాణ కారుడైన మహాదేవుడిట్లనెను.

4) మహద్రహస్యం తద్గుప్తం యత్తు పృష్టం త్వయా ప్రియే
తదాపి కథ యిష్యామి స్నేహవాత్సల్య కారణాత్ ।

హే పార్వతీ! నీవు చాలాగుప్తమైన, నిగూఢ రహస్యమయమైన విషయమును గురించి అడిగినావు. అయినా నీమీది స్నేహ వాత్సల్యముల చేత అట్టి రహస్యమును నీకు పదేశించుచున్నాను.

5) గాయత్రీ వేదమాతస్తి సాద్యాశక్తిర్మతా భువి
జనానాం జననీ చైవ తాముపాస్నేహ మేవహి ।

గాయత్రీ వేదమాత. పృధ్విపై నామె అద్యశక్తిగా పిలువబడుచున్నది. ఆమె విశ్వమునకు గూడా మాతే. నేనామెను ఉపాసించుచున్నాను.

6) యౌగి కానాం సమస్తానాం సాధనా నాంతు హే ప్రియే
గాయత్ర్యేద మతాలోకే మూలాధార విదాం పరై: ।

హే ప్రియే! సమస్త యౌగిక సాధనలకును మూలాధారము గాయత్రి యని విద్వాసులెరుగుదురు.

7) అతి రహస్య మయ్యేషా గాయత్రీదశ భుజేతి
లోకే విరాజతే పంచ ధార యంతి ముఖానితు ।
దశ భజముల కల్గి అత్యంత రహస్యమయమైన గాయత్రి (విశ్వమందు ) పంచముఖములను ధరించి అత్యంత శోభామయిగా విరాజిల్లుచున్నది.

8) అతి గుఢాని సంశ్రుత్వా వచనాని శివస్యచ
అతి సమృద్ధ జిజ్ఞాస శివమూచేతు పార్వతీ ।
శివుని అత్యంత గూఢ వచనముల నాలకించి, అతిశయుంపబడిన జిజ్ఞాస కల్గిన పార్వతి శివుడిని అడిగినది.

9) పంచస్య దశ బాహునా మేతేషాం ప్రాణవల్లభ
కృత్వా కృపాం కృపాళోత్వం కిం రహస్యంతు మేవద ।

హే ప్రాణవల్లభ ! కృపాళో ! కృపచేసి ఈపంచముఖముల యొక్క దశభుజముల యొక్క రహస్యమును నాకు తెలుపగదె !

10) శ్రుత్వాత్యే తన్మహాదేవ: పార్వతీ వచనం మృదు
తస్యా:శం కామ పా కుర్వ స్ప్రత్యువచ నిజాం ప్రియాం!

పార్వతి యొక్క ఈ కోమల వచనములను విని మహాదేవుడు పార్వతీ దేవి యొక్క సందేహమునకు సమాధానము నీ విధముగా సెలవిచ్చెను.

11) గాయత్ర్యాస్తు మహాశక్తిర్విద్యతే యాహి భూతలే
అనన్య భావతో హ్యాస్మిన్మోత ప్రోత్గోస్తి చాత్మని ।

పృథ్వీపై గాయత్రికి గల మహాశక్తి ఈ ఆత్మయందు అనంత భావముచేత ఓతప్రోతమై యున్నది. (మణుల యందు సూత్రమువలె నిమిడి యున్నది)

12) విభర్తి పంచావరణాన్ జీవ: కోశాస్తుతే మతా:
ముఖాని పంచ గాయత్ర్యాస్తా నేవ వేద పార్వతీ ।

జీవుడు పంచావరణముల ధరించి యున్నాడు. వానినే పంచకోశములని పిలుతురు. హే పార్వతీ ! వానినే గాయత్రి యొక్క పంచముఖములని చెప్పుదురు.

13) విజ్ఞాన మయాన్న మయ ప్రాణమయ మనోమయా:
తధానంద మయాశ్చైవ పంచకోశా: ప్రకీర్తితా: ।

అన్నమయ, ప్రాణమయ,మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములని ఈపంచకోశములు పిలువబడుచున్నవి.

14) ఏష్వన పంచకోశేషు హ్యా నంతా రిద్ధి సిద్ధయ:
గుప్తా ఆసాధ్యయా జీవో ధన్యత్వ మధిగచ్ఛతి ।

ఈకోశరూప భాండారముల యందు అనంత రిద్ధిసిద్ధులు ఉన్నవి. వానిని పొంది జీవుడు ధన్యుడగును.

15) యస్తుయోగీశ్వరోహ్యేతాన్పంచకోశాను భేదతే
సంభవ సాగరం తీర్త్వా బుధవేభ్యో విముచ్యతే ।

యోగి ఈపంచకోశములను భేదించి, బవసాగరమును దాటి బంధముల నుండి విముక్తుడగును.

16) గుప్తం రహస్యమే తేషాం కోశానాం య్యోవగచ్ఛతి
పరమాం గతి మాప్నోతి స ఏవ నాత్ర సంశయ: ।

ఈ కోశముల యొక్క గుప్త రహస్యములను తెలిసిన వాడు నిశ్చయముగా పరమ గతిని పొందును.

17) లోకానాంతు శరీరాణి హ్యాన్నాదేవ భవంతిను
ఉపత్యకా సుస్వాస్థ్యంచ నిర్భరం వర్తతే సదా ।

మనుష్యుని శరీరము అన్నముతో తయారగును. ఉపత్యికలపై ఆరోగ్యము ఆధారపడి యుండును.

18) ఆసనే నోపవాసేనా తత్వ శుధ్యా తపస్యయా
ఆస్యాన్న మయ కోశస్య సంశుద్ధి రభి జాయతే ।

ఆసనము, ఉపవాసము, తత్వశుద్ధి మరియు తపస్సుచే అన్నమయ కోశము శుద్ధి యగును.

19) ఐశ్వర్య: పురుషార్థశ్చ తేజం ఓజో యశస్తధా
ప్రాణ శక్త్యతు వర్ధంతే లోకానామిత్యసంశయం ।

ప్రాణశక్తి వలన మనుష్యులకు ఐశ్వర్యము, పురుషార్థము, తేజస్సు,ఓజస్సు, కీర్తి నిశ్ఛయముగా పెంపొందును.

20) పంచభిస్తు మహాప్రాణైర్లఘు ప్రాణైశ్చ పంచభి:
ఏతే ప్రాణమయ కోశోజాతో దశభిరుత్తమం ।

పంచ మహాప్రాణములు, పంచ లఘు ప్రాణములు, ఈ పదింటి వలన ఉత్తమ ప్రాణమయకోశము తయారగును.

21) బంధేన ముద్రయా చైవ ప్రాణయామేన చైవహి
ఏష: ప్రాణమయ కోశయుత మానస్తు సిద్ధ్యతి ।

బంధములు, ముద్రలు, ప్రాణాయామములతో యత్న శీలుడైన మనుష్యుని ప్రాణమయ కోశము సిద్ధమగును.

22) చేతనా యాహి కేంద్రంతు మనుష్యాణాం మనోమతం
గాయతే మహతీత్వంత: శక్తి స్త్వ స్మన్వశం గతేస్మి ।

మనుష్యుని యందలి చేతనకు కేంద్రం మనస్సు, దానిని వశము నందుంచుకొనుట వలన గొప్ప అంత:శక్తి యుత్పన్న మగును.

23) ధ్యాన,త్రాటక, తన్మాత్రా జపానాం సాధనైర్నను
ప్రభవత్యుజ్వల:కోశ పార్వత్యేష మనోమయ: ।

ధ్యాన, త్రాటక, తన్మాత్రా, జప సాధనల వలన ఓ పార్వతీ ! మనోమయ కోశము అత్యంత ఉజ్జ్వల మగుననుట నిశ్చయము.

24) యధావత్పూర్ణతో జ్ఞానం సంపారస్యచ న్వస్యచ
పూర్ణమిత్యేవ విజ్ఞానం ప్రోక్తం విద్యా విశారదై: ।

విశ్వమును గూర్చి, తనను గూర్చి, సంపూర్ణముగా తెలియుటనే విజ్ఞానమని విజ్ఞాన వేత్తలు వివరించిరి.

25) సాధనా స్యో హమిత్యేషా తధావాత్మాను భూతయ:
స్వరాణాం సంయమశ్చైవ గ్రంధి భేద స్తథై వచ ।

26) ఏషాం సంసిద్ధి భిర్నూనం యతమానస్య చాత్మని
సవిజ్ఞానమయ: కోశ: ప్రియే: యాతి ప్రబుద్ధవాన్ ।

సోహం సాధన ఆత్మానుభూతి యోగము, స్వరముల యొక్క సంయమము, గ్రంధి భేధనము, వీని సిద్ధి వలన యత్న శీలునికి తనయందలి విజ్ఞానమయ కోశము ప్రబుద్ధమగును.

27) ఆనందా వరణోన్న న్యాత్యంత శాంతి ప్రదాయికా తురీయాస్థితి ర్లోకే సాధకం త్వధిగచ్ఛతి ।

ఆనందావరణము యొక్క ఉన్నతివలన అత్యంత శాంతి నొసగు తురీయావస్థ సాధకునకు విశ్వమందు లభించును.

28) నాదబిందు కాళానాంతు సాధనాయఖిలు స్వయం
సన్వానందమయ: కోశ: సాధకేహి ప్రబుద్ధ యేత్ ।

నాద, బిందు, కళల యొక్క సంపూర్ణ సాధన చేత సాధకుని యందు ఆనందమయ కోశము జాగృతమగును.

29) భూర్లోక స్యాస్య గాయత్రీ కామధేనుర్మతా బుదై:
లోకస్యాశ్రయనా ముంచ సర్వమే వాధి గచ్ఛతి ।

విద్వాంసులు గాయత్రిని భూలోకమున కామధేనువుగా తెలిసికొనిరి. ఆ గాయత్రి నాశ్రయించిన సర్వమును పొంద గలుగుదురు.

30) పంచాస్యాయాస్తు గాత్ర్యా: విద్యాయ స్త్వప గచ్ఛతిస
పంచతత్వ ప్రపంచాత్తు సమానం హి ప్రముచ్యతే ।

పంచముఖి యగు గాయత్రీ విద్యను తెలిసినవారు నిశ్చయముగా పంచ తత్వాత్మికమైన ప్రపంచమును దాటుదురు.

31) దశ భుజాస్తు గాయత్ర్యా: ప్రసిద్ధా భువనేమయా: ।
పంచశూల మహాశూల స్యేతా: సంకేతయంతి హి ।

విశ్వమందు గాయత్రి యొక్క దశభుజములు ప్రసిద్ధములు. అవి పంచ శూలములు, పంచ మహాశూలముల దిశలో దారిచూపుతున్నవి.

32) దశభుజానా మేతేషాం యో రహస్యంతు వేత్తిన:
త్రాసం శూలతి శూలానాం నానై వాధిగచ్ఛతి ।

దశభుజముల యొక్క రహస్యము నెరిగినవాడు ఆ శూల, మహాశూలముల వలన భయమునొందడు.

33) దృష్టిస్తు దోష సంయుక్తం, పరేషా మవలంబనం
భకశ్చ క్షుద్రతాన వధానతా స్వార్థ యుక్తతా ।

34) అవివేక స్తథావేశా స్తృష్ణాలస్య స్తదైవచ
ఏతాని దశ శూలాని శూలదాని భవంతిహి।

దోషముతో గూడిన దృష్టి,పరావలంబనము, భయము, క్షుద్రత, సావధానము లేకుండట, స్వార్థపరత్వము లేకుండుట, అవివేకము, క్రోధము, ఆలస్యము, తృష్ణ, దు:ఖము నోసగు దశ శూలములు.

35) నిజైర్ధశ భుజై ర్న్యానం శూలాన్నే తానివై దశ
సంహరంతే హి గాయత్రీ లోక కళ్యాణ కారిణీ ।

విశ్కమునకు శుభము నోనగూర్చు గాయత్రి తన దశభుజముల చేత దశ శూలములను హరించు చున్నది.

36) కలియుగే మనుష్యాణాం శరీరాణీతి పార్వతీ
పృధ్వీతత్వ ప్రధానాని జానా స్యేవ భవంతి హి ?
హే పార్వతీ ! కలియుగమందు మనుష్యుల శరీరము పృధ్వీతత్వ ప్రధానమై యున్నది. అది నీకు తెలియును.

37) సూక్ష్మ తత్వ ప్రధానాస్య యుగోద్భూత నృణామివ
సిద్ధీనాం తపసామే తేన భవత్యధి కారిణ: ।

అందువలన అన్యయుగములందు జన్మించిన సూక్ష్మతత్వ ప్రధానముగా గల మనుష్యులవలె సిద్ధికిని, తపమునకు అధికారులు కారు.

38) పంచాంగ యోగ సంసిద్ధ్యా గాయత్ర్యాస్తు తధాపితే
తద్యుదా నామివ శ్రేష్టాం సనసిద్ధం ప్రాప్ను వంతిహి ।

ఐనను వారికి గాయత్రీ పంచాంగ సిద్ధితో ఆ గుణముల యొక్క సర్వశ్రేష్ఠ సిద్ధి ప్రాప్తించును.

39) గాయత్రీ వామ మార్గీయా జ్ఞేయాప్యత్యుచ్ఛ సాధికా
ఉగ్రం ప్రచండ మత్యంతం వర్తతే తత్రసాధనం ।

ఉత్కృష్టసాధకులచే తెలియదగు గాయత్రీ వామమార్గ తంత్ర సాధన బహు ప్రచండము, ఉగ్రముకూడా.

40) అత ఏవతు తద్గుప్తం రక్షితంహి వియక్షణే
స్వాద్యతో దురుపయోగం నకుపాత్రై: కంచన ।

అందువలన విధ్వాంసులు కుపాత్రుల వలన నిరుపయోగముగాకుండునటుల నీ యోగమును గుప్తముగా నుంచిరు.

41) గురుణైవ విద్యాతత్వం సదాహృది ప్రకాశ్యతే
గురుర్వినా సాతు విద్యా సర్వదా నిష్ఫలాభవేత్ ।

ఓ ప్రియ ! విద్య యొక్క తత్వము గురువు ద్వారా మాత్రమే హృదయమందు ప్రకాశితమగును. గురువు లేక విద్య నిష్ఫలమగును.

42) గాయత్రి పరావిద్య. తత్ఫలా వాప్తయే గురు:
సాధకేన విధాత వ్యో గాయత్రీ తత్వ పండిత: ।

గాయత్రి పరావిద్య. అందువలన ఫలప్రాప్తి కొరకు సాధకునకు గాయత్రీ తత్వమును సంపూర్ణముగా నెరిగిన గురువు అత్యవసరము.

43) గాయత్రీ యో విజానతి సర్వం జానాతి సోనను
జానాతియాం న యత్తస్య సర్వా విదాయస్తు నిష్ఫలా: ।

గాయత్రిని తెలిసిన వానికి సర్వమును తెలియును. గాయత్రిని తెలియనివాడెంత విద్వాంసు డైనను వాని విద్య నిష్ఫలమే.

44) గాయత్రైవ తపోయోగ: సాధనా ధ్యాన ముచ్చతే
సిద్ధిర్జనానాం సామాతా నాతా: కిం చి ద్బృహత్తరం ।

గాయత్రియే తపము, యోగము, సాధన, ధ్యానము. ఆమెయే సిద్ధులకు మాత. గాయత్రిని మించిన వస్తువేదియును లేదు.

45) గాయత్రీ సాధనాలోకే నకస్యాపి కదాహి
యాతి నిష్ఫలతా వేతత్ దృవం సత్యంహి భూతలే ।

ఎవరికిని, ఎప్పుడును, గాయత్రీ సాధన నిష్ఫలముకాదు. ఇది పుడమిపై తిరుగులేని సత్యము.

46) ప్రాప్స్యంతి పరమాం సిద్ధిం జ్ఞాస్వంతేతత్తు యేజనా: ।
గుప్తం మనుం రహస్యం యత్పార్వతీత్వాం పతివ్రత ॥

ఓ పరమ పతివ్రత యగు పార్వతీ ! నేనేది గుప్త రహస్యముగ చెప్పితినో దానిని తెలిసిన మనుజులు పరము సిద్ధిని పొందుట నిశ్చయము.

గాయత్రీ మంజరి యందలి యీ నలుబదియారు శ్లోకముల యందు భారతీయ ఆధ్యాత్మిక విద్య యొక్క ఏ సారంశ మీయబడినదో, అది సామన్య పాఠకుల హితార్థ మీయబడినది. దానిని జాగ్రత్తగా గ్రహించి, నిష్కర్షగా ఆచరించిన వారు, నిస్సందేహముగా ఇహ పరలోకములనందు, కష్టముల నన్నిటిని గట్టెక్కి, సత్పురుషుల సాంగత్యమును పొందజాలు శ్రేష్ఠగతికి అధికారులు కాగలరు. ఇందు మానవ శరీరము, మనస్సు, ఆత్మలకు సంబంధించిన పలు విషయములు తెలుపబడినవి. అవి తర్కయుక్త

బుద్ధి ద్వారా, అనుభవము ద్వారా అన్ని విధముల ఉపయోగకరములు. ఒక జ్ఞాన శూన్యుడైన మనుష్యుడు తనను తన శరీరముగనే భావించి దాని పాలన, పోషణ, భోగము, సంరక్షణ ఇత్యాది చింతలయందు మాత్రమే వ్యస్తుడై యుండును. అతని జీవితము కేవలము పశుతుల్యము. ఈ శరీరము అస్థి చర్మమయము. ఇందు మల, మూత్ర, రక్తములు, క్రొవ్వు మొదలగు అతి జుగుప్సాకరమగు పదార్థములతో నిండియున్ననూ మనస్సు, బుద్ధి, అంత:కరణ మొదలుగా గల మహా తత్వములను గూడా కలిగియున్నది. వీనిని వికసింపజేసుకుని మానవుడు పశుశ్రేణి నుండి ఉత్తీర్ణుడై దేవశ్రేణియే గాక స్వయముగా ఈశ్వరుని సమక్ష స్థితి వెనుక పయనింపదగును. గాయత్రీ మంజరి యందు ఈతత్వముల వివరణ, దీని వికాసము కొరకు చేయదగు సాధన మంత్రరూపమున వర్ణింపబడి యున్నది.

మనము బహిర్నేత్రముల ద్వారా చూచు శరీరము ''అన్న మయకోశ''' అంతర్గతము. దీనిని స్థిరముగా నుంచుటకై మనుష్యుడు తినుచు, త్రాగుచూ, నిద్రించుచూ, మలమూత్ర విసర్జన చేయుచూ ఉండును. మనుష్యులలో అధికభాగము ఆరోగ్య వంతంగా, శక్తివంతంగా, ధీర్ఘాయువుగా శరీరము నుంచుకొనజాలు కిటుకును తెలియజాలకున్నారు. అన్నమయకోశము లోపల ఆపేక్షాకృత సూక్ష్మ ''ప్రాణమయకోశము'' కలదు. దాని సాధనా వికాసముల ద్వారా విభిన్న శారీరక అంగములపై అధికారము ప్రాప్తించుటేకాక, వానిశక్తి ఎంతో అధికమగును. ప్రాణమయ కోశమున కంటే సూక్ష్మమగు ''మనోమయకోశము'' కలదు. దీని సాధన వలన మానసిక శక్తుల కేంద్రీకరణ జరిగి అనేక అద్భుత కార్యములను చేయజాలును. ఇందలి ముఖ్య సాధనావిధి - ధ్యానమనబడును. దీనివలన ఇతర వ్యక్తులను వశము నందుంచుకొనుట భూత భవిష్య సంబంధ విజ్ఞానము మొదలగు శక్తులు ప్రాప్తించును.

మనోమయ కోశమున కన్న సూక్ష్మ తరమగు విజ్ఞానమయ కోశమున్నది. దీనివలన మనుష్యుడు ఆత్మ యొక్క క్షేత్రము నందు అడుగిడును. జీవుని బంధించి యుండు మూడు గ్రంథుల బంధనము విడును. అంతమునందు ''ఆనందమయకోశము'' వచ్చును. దీనివలన పంచతత్వములచే తయారుచేయబడిన మనుష్యుడు పరమాత్మ సన్నిధికి పయనించును. సమాదినభ్యసించిన తన మూల స్వరూపము నందే యుండజాలును.

ఈ ప్రకారముగా గాయత్రీ మంజరి యందలి కొలది శ్లోకమలందే యోగశాస్త్రము యొక్క అత్యంత గంభీర జ్ఞాన స్వరూపము తెలుపబడియున్నది. ఇది గాయత్రీ యోగమందు దాచబడిన రత్నభాండాగారము యొక్క తాళపు చెవిగా చెప్పబడుచున్నది. ఇందలి ఒక్కొక్క శ్లోకమునకు విస్తృత వ్యాఖ్య చెప్పబడినది , దానిపై విస్తృత ప్రకాశము పడగలదు. గాయత్రీ మహావిజ్ఞానమందలి మూడవ భాగము ఈ 46 శ్లోకముల వివేచనా రూపముగా లిఖింపబడినది. దీనివలన అధిక ప్రకాశము నొందిన యోగమార్గ సాధకుడు తన మార్గమును సరళము చేసికొనగల్గును.